
అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




**సర్పంచ్ పదవి ఒక అప్పుల ఊబి...!**

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 230 గురువారం 4 డిసెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts



## దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

**బస్తర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్**

**12 మంది మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం**

**కాల్పుల్లో ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు మృతి**

బస్తర్ **డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):** ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. బీజాపూర్-దంతేవాడ అంతర్ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు.



## మరో 40 వేల ఉద్యోగాలిస్తాం

**ఇప్పటికే 60వేల ఉద్యోగాలు భర్తీ చేసాం**

**హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు**

**తెలంగాణ ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం**

**ఎట్టి పరిస్థితుల్లోనూ గౌరవెళ్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం**

**బిఆర్‌ఎస్ కట్టిన కాళేశ్వరం ఏమయ్యిందో చూశాం**

**హుస్నాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**



సిద్దిపేట,**డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మిగతా 2లో...

## సంచార్ సాథీ యాప్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం

**విపక్షాల ఆందోళన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం**

**ప్రీ-ఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని స్పష్టీకరణ**

**ఈ యాప్ ద్వారా ఫోన్‌లలోని వ్యక్తిగత గోప్యతకు భంగమన్న విపక్షాలు**

**డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):** మొబైల్ ఫోన్‌లలో సంచార్ సాథీ యాప్ ప్రీ-ఇన్‌స్టలేషన్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రతిపక్షాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో, ఈ యాప్ ప్రీ-ఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ముందస్తు ఇన్‌స్టలేషన్ ఉత్తర్వును వెనక్కి తీసుకుంది.




కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో, అలాగే ఇప్పటికే ఉన్న పరికరాల్లో మిగతా 2లో...

## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

**అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టిన జైశంకర్**



**డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):** నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరుదేశాలకు ప్రయోజనమన్న జైశంకర్ పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,మిగతా 2లో...



## విమానయాన రంగాన్ని కుదిపేసిన టెక్ గ్లిచ్..

**అమాడియస్ సాఫ్ట్‌వేర్ గ్లిచ్‌తో ఎయిర్‌పోర్టుల్లో జాప్యం**

**45 నిమిషాల పాటు నిలిచిపోయిన చెక్-ఇన్ సేవలు**

విమానయాన రంగానికి డిజిటల్ వెన్నెముక లాంటిది ఈ సాఫ్ట్‌వేర్
ఓ ప్రధాన విమానయాన సాఫ్ట్‌వేర్ సిస్టమ్‌లో కేవలం 45 నిమిషాల పాటు తలెత్తిన సాంకేతిక లోపం (గ్లిచ్) విమానాశ్రయాల్లో గందరగోళానికి దారితీసింది. చెక్-ఇన్ ప్రక్రియలు నెమ్మదించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం సిస్టమ్ స్థిరంగా ఉందని, విమానాలు షెడ్యూల్ ప్రకారమేమిగతా 2లో...

## రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు**




2లో.

## రైతులకు భూధార్ కార్డులు

**స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత పంపిణీ**

**పైలట్ ప్రాజెక్టు కింద 5 గ్రామాల ఎంపిక**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**

హైదరాబాద్**డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతులకు భూధార్ కార్డులను పంపిణీ చేస్తామని రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. తొలుత నక్షా లేని ఐదు గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశామని అన్నారు. ఆ గ్రామాల్లోని రైతులకు భూధార్ కార్డులతోపాటు సరిహద్దులు, కొత్త సర్వేనెంబర్లను కేటాయిస్తామని వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూమిగతా 2లో...





2లో.

## ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

**విద్యార్థుల ఆందోళన కనువిప్పు కావాలి**


**సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు**

## ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ... గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానం

**కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయిన తెలంగాణ బృందం**

**మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీని కూడా సదస్సుకు ఆహ్వానిస్తున్న సర్కార్**

**డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా వారు తాజాగా ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించతలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు మిగతా 2లో...



## ఇకమహానగరంగా హైదరాబాద్

**జిహెచ్‌ఎంసిలో 27 మున్సిపాటలిటీల విలీనం**

**మున్సిపల్ రికార్డులను స్వాధీనం**

**సిబ్బంది వివరాలు తెలియచేయాలని సూచనలు**

**జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రత్యేక ఆదేశాలు జారీ**



2లో.

## రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

**రైతన్నకు అండగా ఉండడమే మా విధానం**

**నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు**

**గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపి చూపాం**

**వైసిపి హయాంలో వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించారు**

**నల్లజర్లలో రైతన్నా మీకోసంలో సిఎం చంద్రబాబు**

కాకినాడ,**డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కనుక రైతుల సమస్యలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. రైతన్నకు అండగా ఉంటామనేది మా మొదటి నినాదం అన్నారు.. నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.మిగతా 2లో...



# దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

**(మొదటి పేజీ తరువాయి)**

పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై సమాచారం అందడంతో భద్రతా బలగాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరణించిన జవాన్లను హెడ్ కానిస్టేబుల్ మోను వాడారి, కానిస్టేబుల్ దుకారు గొండే, జవాన్ రమేష్ సోడిగా గుర్తించారు. గాయపడిన మరో ఇద్దరు సిబ్బందిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలం నుంచి ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, 303 రైఫిళ్లు వంటి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టి, అదనపు బలగాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ ఆపరేషన్‌పై బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తి వివరాలను వెల్లడించలేమని తెలిపారు.

## సంచార్ సాథీ యాప్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం

**(మొదటి పేజీ తరువాయి)**

పరికరాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీవోటీ) నవంబర్ 28న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ నిర్ణయంపై ఇప్పుడు కేంద్రం వెనక్కి తగ్గింది.సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం సంచార్ సాథీ యాప్‌ను ముందస్తుగానే ఇన్‌స్టాల్ చేసి ఇవ్వాలన్న కేంద్రం ఆదేశాలు దుమారం రేపాయి. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడటమేనని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే, యాప్‌ను ఇన్‌స్టాల్ చేసినప్పటికీ, వినియోగదారులు తొలగించుకోవచ్చని, రిజిస్టర్ అయిన తర్వాతే అది పనిచేయడం ప్రారంభిస్తుందని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అయినప్పటికీ, ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. ఇదిలా ఉండగా, ఇప్పటికే 1.5 కోట్ల మందికి పైగా సంచార్ సాథీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు.

## వలసలపై ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

**(మొదటి పేజీ తరువాయి)**

అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు.చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు.గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు

## ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ...

**(మొదటి పేజీ తరువాయి)**

హాజరు కావాలని ప్రధానిని వారు సాదరంగా ఆహ్వానించారు.
అంతకుముందు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఢిల్లీ పర్యటనలో భాగంగా మరికొందరు కేంద్ర మంత్రులను, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలిసి సదస్సుకు ఆహ్వానించనున్నారు.కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో కలిసిన రేవంత్ రెడ్డి, గ్లోబల్ సమిట్‌కు తప్పకుండా హాజరు కావాలని కోరారు. తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచానికి చాటేలా ఈ సదస్సును విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది.

# ఇకమహానగరంగా హైదరాబాద్

హైదరాబాద్,**డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):**):గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 27 మున్సిపాలిటీల విలీనం ప్రక్రియ వేగవంతం అయింది. ఇప్పటికే ప్రభుత్వం పంపిన ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ప్రత్యేక ఆదేశాలను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు రికార్డ్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా రికార్డ్స్ ప్రొఫార్మ రూపొందించాలని తెలిపారు. ఇక, 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితాను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ లో విలీనం అయ్యే 27 మున్సిపాలిటీలలో ఉన్న సిబ్బంది వివరాలను తక్షణమే అందించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా లేఖ రాశారు. జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల ప్రక్రియ వేగవంతం చేసేందుకు అత్యవసరంగా ఈ డేటాను కోరినట్లు కమిషనర్ లేఖలో స్పష్టం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

# విమానయాన రంగాన్ని కుదిపేసిన టెక్ గ్లిచ్..

**(మొదటి పేజీ తరువాయి)**

నడుస్తున్నాయని ఎయిర్ ఇండియా తర్వాత ధ్రువీకరించింది.విమానయాన పరిశ్రమలో విస్తృతంగా ఉపయోగించే 'అమాడియస్' అనే సాఫ్ట్‌వేర్‌లోనే ఈ సమస్య తలెత్తినట్లు విమానయాన సంస్థలు తెలిపాయి. ప్రపంచంలోని అతిపెద్ద ట్రావెల్-టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌లలో అమాడియస్ ఒకటి. టికెట్ బుకింగ్, చెక్-ఇన్, సీట్ల కేటాయింపు, బోర్డింగ్, డిపార్చర్ కంట్రోల్ వరకు అన్ని కీలక కార్యకలాపాలను నిర్వహించడానికి విమానయాన సంస్థలు దీనిపైనే ఆధారపడతాయి. ఇది విమానయాన సంస్థలకు ఒక డిజిటల్ వెన్నెముక లాంటిది.ప్రక్రియపై ప్రభావం పడుతుంది. ప్రస్తుతానికి సమస్య పరిష్కారమైనప్పటికీ, ఆధునిక విమాన ప్రయాణాలు ఇలాంటి సంక్లిష్ట టెక్నాలజీపై ఎంతగా ఆధారపడి ఉన్నాయో ఈ సంఘటన స్పష్టం చేస్తోంది.

# రైతులకు భూధార్ కార్డులు

**(మొదటి పేజీ తరువాయి)**

రాష్ట్రంలో రెండేండ్లలో రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలో ప్రజల సౌలభ్యం కోసం విప్లవాత్మక మార్పులను తెచ్చామని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను రెండేండ్లలో పునర్నిర్మించామని అన్నారు. భూహక్కుల నుంచి రిజిస్ట్రేషన్ల వరకు సమూల సంస్కరణలను అమలు చేశామని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు వచ్చే ఏడాది జనవరి నెలాఖరుకల్లా రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల సమాచారంతో కూడిన సింగిల్ పేజీ డిజిటలైజేషన్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు.
విదేశీ సంస్థ రూపొందించిన ధరణి పోర్టల్ యాప్‌ను బంగాళాఖాతంలో వేశామని స్పష్టం చేశారు. దాని స్థానంలో జనవరి నాటికి భూభారతి కొత్త యాప్‌ను తెస్తామనీ, ఇందుకు సంబంధించి ఎన్ఐసీ కసరత్తు చేస్తోందని వివరించారు. రాష్ట్రంలో 413 గ్రామాల్లోని భూములకు నక్షాలు లేవని అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఐదు గ్రామాలను ఎంపిక చేశామనీ, నక్షాలతోపాటు భూమికి సరిహద్దులు, సర్వేనెంబర్లను కేటాయిస్తామని వివరించారు. ఆయా గ్రామాల్లోని రైతులకు భూధార్ కార్డులను సిద్ధం చేశామనీ, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంపిణీ చేస్తారని చెప్పారు. పట్టణాల్లో ఉన్న వాటిని తీసేస్తే మిగిలిన 373 గ్రామాల్లో రెండో విడతలో భూధార్ కార్డుల పంపిణీ చేపడతామని అన్నారు. మూడో విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల చొప్పున వివాదం లేకుండా అభద్రత లేకుండా భూభారతి చట్టాన్ని అమలు చేస్తామన్నారు. ఆ తర్వాత అన్ని గ్రామాల్లోని రైతులకు భూధార్ కార్డులిస్తామని చెప్పారు. ఆలస్యమైనా పారదర్శకంగా ఈ ప్రక్రియను చేపడతామని అన్నారు.

# మరో 40 వేల ఉద్యోగాలిస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**

అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.ఇచ్చిన హామీ మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్ పై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. నెహ్రూ స్ఫూర్తితోనే మేం ముందుకెళ్తున్నాం. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యింది. ఆనాడు ఎస్ఆర్ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయి. రూ.2 లక్షల రుణామాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాదే. వ్యవసాయం దండగ కాదు..పండగ చేసి నిరూపించాం. లక్షా4 వేల కోట్లు రైతుల కోసం మా ప్రభుత్వం ఖర్చు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సులే కాదు..బస్సు ఓనర్లను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అప్పగించాం. అడిగిన ప్రతీ పేద ఇంటికి రేషన్ కార్డు ఇచ్చాం. ఆనాడు దొడ్డు బియ్యం ఇస్తే పశు వులకు దాణ పెట్టేవాళ్లు. మా ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మిస్తున్నాం. హుస్నాబాద్ లో దేవుళ్లేమైనా పాలించారా?. హుస్నాబాద్లో గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదు. పదేండ్లు హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైంది. గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే భాధ్యత నాది. ఆనాడు సిద్దిపేట,సిరిసిల్ల ,గజ్వేల్ నియోజకవర్గాలే అభివృద్ధి అయ్యాయి. ఐటీఐ కాలేజీలన్నింటిని ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి నెలనెలా రూ.2వేలు ఇస్తున్నాం. అని రేవంత్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో లాగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోనని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా అలస్వతం ప్రదర్శించారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్ఆర్ఎస్పీ ఎలా ఉందో?.. బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలి. దేశంలో అత్యధికంగా వరిని పండించేది మన రాష్ట్రంలోనే. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అని చేసి చూపించింది మన ప్రభుత్వమే. రాష్ట్రంలో రైతుల కోసం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టాం. రాష్ట్రంలో వందలాది బస్సులకు ఆడబిడ్డలు యజమానులు అయ్యారు. 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. రూ.22,500 కోట్లు పేదల ఇళ్ల కోసం ఖర్చు చేస్తున్నాం. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యాయి. కానీ, హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరెల్లి ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చెయ్యం. త్వరలో గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని సీఎం ప్రకటించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ. 262.78 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్‌లో ం÷ుఅ ఏర్పాటుతో పాటు రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే, రూ. 8.60 కోట్లతో ఖిం యూనిట్ ఆఫీస్ కు శంకుస్థాపన చేశారు. ఇక, రూ. 86 కోట్లతో హుస్నాబాద్ అర్బన్- కొత్తపల్లి ప్యాకేజీ-1లో భాగంగా 4 లైన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. రూ. 58.91 కోట్లతో హుస్నాబాద్- అక్కన్నపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

## ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

### విద్యార్థుల ఆందోళన కనువిప్పు కావాలి

### సీఎం రేవంత్‌పై హరీశ్ రావు విమర్శలు



**హైదరాబాద్,డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):**
మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా రేవంత్ పాలన తీరు ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేక పోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.

## రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు




న్యూఢిల్లీ,**డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):** ): క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు.

# రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

**(మొదటి పేజీ తరువాయి)**

తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో సీఎం చంద్రబాబు బుధరం పర్యటించారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు కుటుంబాలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం.. అమలు చేస్తున్నాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపాం. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారకు కలుపుతాం. పెన్నా వరకూ తీసుకెళ్తాం. విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నా. ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఈ సదర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని






చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంతరి అచ్చన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

## అవినీతి లేని పరిపాలన అందిస్తా - సర్పంచ్ అభ్యర్థి మగ్రిపల్లి అనిత

**హనుమకొండ/ధర్మసాగర్ 3(జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా బరిలో నిలుస్తూ మగ్రిపల్లి అనిత . గ్రామ అభివృద్ధి పట్ల నిబద్ధత, పారదర్శకతతో నిండిన పరిపాలనే తన లక్ష్యమని వెల్లడించారు. గ్రామంలో అవినీతి పాలనకు తావులేకుండా నిష్పక్షపాతంగా పనిచేస్తానని ధృడనిశ్చయంతో అన్నారు. గతంలో వార్డ్ మెంబర్గా గెలిచి సేవలు అందించిన అనుభవం వల్ల గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, గ్రామస్తుల అతి చిన్న అవసరాలనుంచి పెద్ద అభివృద్ధి పనులదాకా తాను ప్రజలతో నేరుగా కలసి పనిచేయగలనని తెలిపారు. తాను విద్యావంతురాలని, గ్రామానికి అవసరమైన సరికొత్త ఆలోచనలు, ఆధునిక విధానాలు తీసుకువస్తానని తెలిపారు. ధర్మసాగర్‌ను అభివృద్ధి దిశగా ముందుకు నడిపించేందుకు పచ్చని పర్యావరణం, రోడ్లు, శుద్ధమైన తాగునీరు, సుస్థిర మౌలిక వసతులు, స్త్రీ శిశు సంక్షేమం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని అనిత పేర్కొన్నారు. గ్రామానికి సేవ చేయడం నా బాధ్యత నా అభిలాష. గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా శ్రమిస్తాను. అభివృద్ధి కోసం నేను అడుగు ముందుకు వేస్తే, మీరు నాకు తోడుగా నిలవాలి" అని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.
ధర్మసాగర్ అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ప్రజలు తనను ఆశీర్వదించాలని మగ్రిపల్లి అనిత ఆశాభావం వ్యక్తం చేశారు.



# వరంగల్ జిల్లా గ్రామ పాలన అధికారుల కమిటీ ఆవిష్కరణ

**హనుమకొండ/డిసెంబర్ 3 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ రెవెన్యూ గెస్ట్ హౌస్‌లో వరంగల్ జిల్లా గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ జిల్లా కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి బోళ్ల శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిర్రు ఎల్లన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు
ఈ సందర్భంగా వారు జిపిఓల వ్యవస్థను ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి జిపిఓల సర్వీస్ రూల్స్ ప్రొబేషన్ పీరియడ్ గ్రామాల్లో జిపిఓ కార్యాలయాల ఏర్పాటు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.
రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లచ్చి రెడ్డి



జనరల్ సెక్రెటరీ పూజారి సురేష్

సలహాదారు రామకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్ రావు ఆదేశాల మేరకు



చాగంటి వేణు, ప్రెసిడెంట్

కమిటీ ఎన్నికలు నిర్వహించగా చాగంటి వేణు జిల్లా అధ్యక్షుడిగా పూజారి సుర???

ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు మహిళా అధ్యక్షురాలిగా పసుల యాదమ్మ మహిళా ప్రధాన కార్యదర్శిగా వర్కాల సునీతను ఎన్నుకున్నారుఅసోసియేట్ అధ్యక్షులుగా లాక వెంకటయ్య మేకల రాజు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సూర రాజు ఉపాధ్యక్షులుగా ఎర్రం రమేష్ ముడిదే ప్రశాంత్ ఎన్నికయ్యారు సహాయ కార్యదర్శులుగా ఆరెల్లి సురేష్ కొనమల్ల రాజేందర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సింగరబోయిన రాజు మెట్టు గణేష్ క్రాంతి బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా కృష్ణ కాంత్ రమేష్ దుర్గయ్య సమ్మయ్య రజినీకాంత్ అనిల్ నరేందర్ రాజేందర్ సుదర్శన్ రాధిక విజయలక్ష్మి దేవేందర్‌ను సభ్యులుగా ప్రకటించారు

# అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు

## - ఎస్ఐ సాయిబాబు




**వర్ధన్నపేట/డిసెంబర్ 3 (జర్నలిస్ట్ వార్త):** గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో శాంతి భద్రతలు కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వర్ధన్నపేట ఎస్ఐ ఎన్. సాయిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు జాగ్రత్తలు, నిబద్ధతలపై అవగాహన కల్పిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఎవరూ అక్రమంగా మద్యం నిల్వ చేయకూడదని, అమ్మకాలు జరపకూడదని, బెల్ట్ దుకాణాలు నిర్వహించకూడదని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎవరైనా రెచ్చగొట్టే విధమైన వ్యాఖ్యలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు సామాజిక మాధ్యమాలలో పెట్టరాదని సూచించారు. ఇలాంటి చర్యలు చేసిన వ్యక్తులపై తక్షణమే ఎమ్.ఆర్.ఓ సమక్షంలో బైండోవర్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఏదైనా సమస్యలు ఉన్నచో వెంటనే 100కు ఫోన్ చేయవచ్చు. వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ నంబర్ 87126 85041, ఎస్‌హెచ్ఓ సంబంధిత నంబర్ 87126 85215 ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలియజేశారు.

# పశువుల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## -ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వంశీకృష్ణ,రాజశ్రీ

**రాయపర్తి/డిసెంబర్ 3(జర్నలిస్ట్ వార్త):** పశు సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మామునూరు వెటర్నరీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వంశీకృష్ణ,డాక్టర్ రాజశ్రీ అన్నారు. బుధవారం మండలంలోని తీర్మలాయపల్లి గ్రామంలో జాతీయ సేవా పథకం లో భాగంగా మామునూరు వెటర్నరీ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పశువుల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పాడి పశువులకు వ్యాధులు సోకితే పాల దిగుబడి తగ్గి రైతులు ఆర్థికంగా నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రైతులకు పశువులకు సంబంధించిన వ్యాధుల నివారణ వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఉచిత పశువైద్య చికిత్స శిబిరం రైతులకు గొప్ప చేయూతగా నిలిచిందని అన్నారు. పశుసంవర్ధక శాఖ వరంగల్, కారస్, సంస్థలు ఈ కార్యక్రమానికి కీలక సహకారం అందించాయని తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 240 పశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందించబడ్డాయని,40 ఆవులు, 75 గేదెలు, 105 మేకలు, గొర్రెలు,20 కోళ్లకు వైద్యం చేయడం జరిగిందని అన్నారు. శిబిరంలో నట్టల నివారణ మందులు , గర్భ నిర్ధారణ పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ పూర్తిగా ఉచితంగా అందించారు. పశు




వులలో అనిస్ట్రస్, రిపీట్ బ్రీడింగ్, జనన సంబంధిత సమస్యలు, గాయాలు, సంక్రామక వ్యాధుల వంటి అనేక సమస్యలకు నిపుణులు సమర్థవంతమైన సేవలు అందించారు. గేదెలల్లో రిల్లా ఆపరేషన్లు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
ఈ శస్త్రచికిత్సల ద్వారా గేదెల ఆరోగ్య సమస్యలకు తక్షణ సమర్థవంతమైన పరిష్కారం అందించారు. ఉచిత వైద్య శిబిరంలో మామునూరు పశువైద్య కళాశాల ఫైనల్ ఇయర్ 31 మంది విద్యార్థులు పాల్గొని ప్రాక్టికల్ అనుభవాన్ని పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఎం. శ్రీనివాస రెడ్డి,మండల పశువైద్యాధికారి డాక్టర్ శృతి,డా. సాగి రాజు డా. జ్యోతి,డా. అనిల్ కుమార్ రెడ్డి,పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయం వద్ద

# మార్మోగిన అయ్యప్ప శరణు ఘోష.

### ఘనంగా మహా దివ్య పడిపూజ

**హుజురాబాద్/డిసెంబర్3(జర్నలిస్ట్ వార్త):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌మండలంలోని కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం మహా దివ్య పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోరెడ్డి రవీందర్ రెడ్డి 18వ పడి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మోతే తిరుపతి గురుస్వామి, కే వెంకట్రావు, కన్నన్ దురై రాజ్ గురు స్వాముల ఆధ్వర్యంలో పేద పండితులు అవధారుల భాస్కర్ శర్మ, కాట్రపల్లి శ్రీకాంత్ శర్మల మంత్రోచ్చారణల మధ్య సాగిన ఈ పడి పూజ వేడుకల్లో హుజురాబాద్ పట్టణం, వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి అయ్యప్ప మాల ధరించిన సుమారు 300 మంది స్వాములు, 200 మంది నానుస్వాములు పాల్గొన్నారు. సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఆవరణమంతా అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మ్రోగింది. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులతో పాటు జమ్మికుంటకు చెందిన గురుస్వామి జయేందర్ స్వామి ఆధ్వర్యంలో జమ్మికుంట చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని



భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఆరాధించారు. ప్రముఖ గాయకులు వడ్లకొండ అనిల్ కుమార్, హుజురాబాద్ శివరామకృష్ణ, కొత్తపల్లి రామానంద భజన మండలిల ఆధ్వర్యంలో భజన%-%కీర్తనలు నిర్వహించగా ఆ ప్రాంతమంతా భక్తి వాతావరణం నెలకొంది. రవీందర్ రెడ్డి పడి అంటించగా ఒక్కసారిగా స్వాములు లేచి స్వామియే శరణమయ్యప్ప అంటూ కొలిచారు. అనంతరం తీర్థప్రసాదాలు, అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమం హుజురాబాద్ పట్టణంలోనీ కొత్తపల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా పెద్ద దివ్య మహా పడిపూజ నిర్వహించగా భక్తి పరవశ్యంలో గ్రామస్తులు మునిగిపోయారు.





# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు

## - కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎర్రబెల్లి



**రాయపర్తి/డిసెంబర్ 3(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర, పిఎసిఎస్ డైరెక్టర్ ఆవుల కేశవరెడ్డి,మాజి వార్డు మెంబర్ కర్ర ప్రవీణ్ రెడ్డి,వడ్డెర సంఘం నాయకులు రాపోలు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీనీ వీడి బుధవారం మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కర్ర రవీందర్ రెడ్డి,దేవేందర్,ఎల్లా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికే... రామనాథం




**మధిర/డిసెంబర్3(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలువేరు పూర్ణమ్మ కి మద్దతు పై హామీ ఇచ్చిన తెలుగుదేశం పార్టీ తెలంగాణ ఉపాధ్యక్షులు డాక్టర్ రామనాథం
మాటూరుపేట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ అభ్యర్థి చిలువేరు పూర్ణమ్మ కే సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామనాథం తెలిపారు. మంగళవారం సాయంత్రం మాటూరుపేట టిడిపి, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా డాక్టర్ రామనాథం కలవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఉమ్మడి పార్టీ శ్రేణులకు టిడిపి పార్టీ మద్దతును సంపూర్ణంగా ఇస్తున్నట్లు ప్రకటన చేశారు ప్రకటన చేశారు. డాక్టర్ రామనాథంని కలిసిన వారిలో మాదాల రామారావు, మాదాల రాంబాబు, నెల్లూరి రవి, చిలువేరు బుచ్చిరామయ్య, మాదాల శ్రీనివాసరావు,మాదాల నరసింహారావు ఉన్నారు.

# మదర్ థెరిస్సా సేవాసదనము లో డిసెంబర్ మూడో తారీకు

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు జరిగినాయి

**మధిర/డిసెంబర్3(జర్నలిస్ట్ వార్త):** మధిర పట్టణ ప్రముఖులు సామాజిక సేవకులు విశ్రాంతి ఎంపిడిఓ శ్రీ మాధవరపు నాగేశ్వరరావు మరియు షేర్ ఎన్జీవో చేయూత సంస్థ సంచాలకులు శ్రీ గోపాల్ రెడ్డి వారి సహకార్యకర్త హనుమంతరావు , ఈ వేడుకల్లో పాల్గొన్నారు.
మాధవరపు నాగేశ్వర్ రావు, గోపాల్ రెడ్డి, హనుమంతరావు , మదర్ థెరిస్సా సేవాసదనంలోని మానసిక దివ్యాంగ పిల్లలకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారికి పండ్లు, బిస్కెట్లు, చాక్లెట్లు పంచి, దివ్యాంగులకు వారి హక్కులను వారికి చేరేలాగా వారి శ్రేయస్సు గౌరవం సంరక్షణ సమాన అవకాశాలు కల్పిస్తూ వారి ఎదుగుదలను ప్రోత్సహించేలా



ముందడుగు వేయటానికి 1992 సంవత్సరంలో ప్రారంభించబడి, ప్రతి యేటా, డిసెంబర్ నెల 3 నుండి 9 వ తారీకు వరకు, దివ్యాంగుల వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయని, అన్నిచోట్ల ప్రభుత్వాలు దివ్యాంగులకు పెన్షన్లు, ప్రభ్యత్వ ప్రయాణ సాధనాలలో సీట్ రిజర్వేషన్లు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, కొంత మేర కల్పిస్తున్నాయి అని వారి సందేశాల్లో పేర్కొన్నారు. ఇంకా ఆర్థిక వనరులు అదనంగా కేటాయించాల్సిన అవసరం, ప్రస్తుత పరిస్థితుల్లో ఉందని అని వారు అభిప్రాయం వెలిబుచ్చారు. మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగ చిన్నారులకు, వారి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపినారు. మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగపిల్లల తరుపున అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నకు విచ్చేసిన పెద్దలు మాధవరపు నాగేశ్వరావు, గోపాల్ రెడ్డి, హనుమంతరావు కు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



## పత్తి కాంటాలలో నకిలీ ఫోర్జరీ - ఇద్దరు అరెస్ట్

**తల్లాడ/డిసెంబర్ 3 (జర్నలిస్ట్ వార్త):** పత్తి కొనుగోలు కాంటాల్లో నకిలీ చిప్‌లు అమర్చించి రైతులను మోసం చేస్తున్న రాకెట్‌ను తల్లాడ పోలీసులు ఛేదించారు. సత్తుపల్లి ఏసిపి వసుంధర యాదవ్ సూచనలతో నిర్వహించిన దాడిలో ఈ నకిలీ కాంటాల తయారీకి ప్రధాన మాస్టర్మైండ్‌లుగా ఉన్న హైదరాబాదుకు చెందిన ఓగిలి శెట్టి శంకర్, జంపాల కోటేశ్వరరావులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారిని కోర్టుకు




రిమాండ్‌కు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ కాంటాలను సరఫరా చేస్తున్న ఈ నెట్వర్క్‌పై దాడి సమయంలో పోలీసులు 5 మదర్ బోర్డులు, 4 పిసివి షిప్పులు, 2 కాంటాలు, అలాగే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.నకిలీ ఫోర్జరీ కాంటాలు మార్కెట్లోకి ప్రవేశించే అవకాశాలను పూర్తిగా అడ్డుకట్ట వేయగలిగామని పోలీసులు తెలిపారు.

## బాలు నాయక్ తండ సర్పంచ్ ఏకగ్రీవం

**రాయపర్తి/డిసెంబర్ 3 (జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలంలోని బాలు నాయక్ తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవి ఈసారి ఏకగ్రీవం అయ్యింది. గ్రామానికి అభివృద్ధి దిశగా నడిపించగల నాయకత్వం అవసరమన్న అభిప్రాయంతో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పరస్పర చర్చల అనంతరం ఒకే అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ పదవికి భూక్య శ్రీదేవిసమ్మయ్య నాయక్ నామినేషన్ దాఖలు చేయగా, మరొకరు దాఖలు చేసిన అభ్యర్థులు సౌహార్దత మాటల్లో తమ నామినేషన్లను బుధవారం ఉపసంహరించుకున్నారు. దీతో భూక్య శ్రీదేవిసమ్మయ్య నాయక్ ఏకగ్రీవ




సర్పంచ్ గా ప్రకటించినట్లు అధికారులు ధృవీకరించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ భూక్య శ్రీదేవిసమ్మయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, తండాలో మౌలిక వసతుల పెంపు, శుభ్రమైన పాలన, ప్రజలకు అందుబాటు సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ పెద్దలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అడవి జంతువులను వేటాడడానికి తయారు చేసిన నాటు బాంబును కొరికి కుక్క మృతి.

### సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయొద్దు - ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం/డిసెంబర్3(జర్నలిస్ట్ వార్త):**కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పై ఉల్లిగడ్డ ఆకారంలోని నాటుబాంబును కొరికి ఒక కుక్క మృతి చెందడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని చెత్త పడేసే ప్రదేశం నుండి ఒక కుక్క తినే పదార్థంలా భావించి అడవి జంతువులను వేటాడటానికి తయారుచేసిన నాటుబాంబును రైల్వే ట్రాక్ మీదకు తీసుకువచ్చి కొరకడంతో అది ప్రేలి కుక్క అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్పీ వివరించారు.నాటు బాంబులను చెత్తలో పడేసిన వ్యక్తుల గురించి పోలీసులు విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనలో మరేవిధమైన కోణం లేదని ఎస్పీ నిర్ధారించారు.కావునా ఎవరూ కూడా సోషల్ మీడియాలో ఈ విషయంపై తప్పుడు ప్రచారం చేయొద్దని కోరారు.

## సిఎం రేవంత్ రెడ్డి హిందూ దేవి దేవతల పై చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి ..

### -నంబూరి రామలింగేశ్వరరావు



**సత్తుపల్లి/డిసెంబర్3(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతు నిన్న కొత్తగూడెం బహిరంగసభలో సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు యావత్ హిందూ సమాజానికీ సిఎం బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలని ఖండిస్తు ఎప్పటికైనా హిందూ సమాజం కళ్ళు తెరిచి ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని పునరుద్ఘాటించారు. బేషరతు గా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు లేని యెడల నిరసన కార్యక్రమాలు చేస్తామన్నారు.. జిల్లా కార్యదర్శి పాలా. నాగ సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఒక సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి హిందూ దేవతలు పై ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని , యావత్ హిందూ సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే రాబోయే రోజుల్లో తెలంగాణ సమాజం తగిన బుద్ధి చెబుతుందని ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పడిగల మధుసూదన్ రావు ,జిల్లా నాయకులు చీకటి వసంతరావు ,మెరుగు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు హిందూ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పిన తర్వాతే నర్సంపేటలో పర్యటించాలి

### డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి





**నర్సంపేట/డిసెంబర్ 3 ( జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణ సమావేశంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ పర్యటన డిసెంబర్ 5వ తేదీన ఉండటం చాలా సంతోషకరం కానీ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు పరుస్తామని నర్సంపేట నియోజకవర్గ ప్రజలచే ఓట్లు వేయించుకొని గత రెండు సంవత్సరాలుగా ఈ హామీలను అమలు పరచకుండా నర్సంపేట ప్రజలను గాలికి వదిలేసి మళ్లీ ఎ మొసం చేయడానికి నర్సంపేట పర్యటన పెట్టుకున్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మొంతా తుఫాను ద్వారా అరుగాలం కష్టపడి పండించిన పంట అంతా నష్టపోయిన రైతులను పరామర్శించకుండా వారికి పంట నష్టపరిహారం ఇవ్వకుండా కేవలం గ్రామపంచాయతీ ఎన్నికల కోసం మీరు పర్యటన చేయడం హాస్యస్పందం. హిందూ దేవుళ్ళు,హిందూ సమాజం మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనకకు తీసుకొని యావత్ హిందూ సమాజానికి క్షమాపణ తెలిపిన తర్వాత నర్సంపేట నియోజకవర్గ పర్యటన పెట్టుకోండి. క్షమాపణ చెప్పని యెడల మీ పర్యటనను నర్సంపేట నియోజకవర్గ బిజెపి పార్టీ అడ్డుకుంటుంది అని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో.రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, కుంభం కోమల్ రెడ్డి శీలం సత్యనారాయణ, మల్యాల సాంబమూర్తి, మరియు నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత,కందికొండ శ్రీనివాస్, కీసరి సాంబరాజు,బట్టు మదన్, వరంగల్ జిల్లా యువ మోర్చా నాయకులు అచ్చ దయాకర్, జూలూరు మనీష్ గౌడ్,ఎర్ర రాజు, నర్సంపేట పట్టణ, రూరల్ బిజెపి, యువ మోర్చా నాయకులు అందరూ పాల్గొన్నారు.

## ఎన్నికలకు సహకరించండి.

### -సత్తుపల్లి ఎం. వి. ఐ శ్రీనివాసరావు -స్కూల్ బస్ యాజమాన్యాలతో రవాణా శాఖ అధికారులు.

**సత్తుపల్లి/డిసెంబర్3(జర్నలిస్ట్ వార్త):** మూడవ విడతలో భాగంగా సత్తుపల్లి డివిజన్లో ఈనెల 17వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు స్కూల్ బస్సులు సమకూర్చి సహకరించాల్సిందిగా సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్( వెహికల్స్ నోడల్ ఆఫీసర్) జె. ఎన్. శ్రీనివాసరావు కోరారు. బుధవారం ఆయన స్థానిక ప్రాంతీయ రవాణా కార్యాలయంలో ఎం .వి .ఐ రాజశేఖర్, ఏ. ఎం. వి. ఐ రాజశేఖర్ రెడ్డి లతో కలసి సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు, సింగరేణి మండలాలకు చెందిన స్కూల్ బస్సులు కలిగిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల వారితో సమావేశం నిర్వహించారు. ఈ మండలాల పరిధిలో గల మొత్తం 160 వరకు స్కూల్ బస్సులు వివరాలు తీసుకున్నారు. పంచాయతీ






ఎన్నికలు నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది, సామాగ్రి తీసుకువెళ్లడం, తిరిగి తీసుకు రావడానికి 16, 17 తేదీలలో బస్సులు అందుబాటులో ఉంచాల్సిందిగా కోరారు. ఎన్నికల నిర్వహణను తమ బాధ్యతగా భావిస్తూదీనికి సహకరిస్తామని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు వారు రవాణా అధికారులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రైవేటు విద్యాసంస్థల సంఘ నిర్వాహకులు నాయుడు వెంకటేశ్వరరావు, పసుపులేటి నాగేశ్వరరావు, ఇస్మాయిల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ నీ డీ కొట్టిన కార్.. ముగ్గురు యువకులు మృతి.

### గాయపడినవారిని సత్తుపల్లి ఆసుపత్రి కి తరలించిన పోలీసులు.

**సత్తుపల్లి/డిసెంబర్3(జర్నలిస్ట్ వార్త):** బుధవారం తెల్లవారుజామున %TG 04 A% 4744 టాటా ఆల్ట్రోజ్ కారులో వియం.బంజర్ వైపు నుండి సతుపల్లి వెళ్తు కిష్టారం గ్రామం, అంబేద్కర్ కాలనీ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టిన ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు సత్తుపల్లి కొంపల్లి కాలనీ చెందిన విద్యార్థులు సిద్దెసి జయ్ (18సం) మార్సకట్ల శశి, (11సం) చంద్రుగొండ మండలం, మహబూబ్ నగర్ చెందిన సాజిద్ (21 సం)అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు యువకులు తలారి అజయ్, ఇమ్రాన్ లకు తీవ్ర గాయాలు కావడంతో సమాచారం తెలుసుకున్న స్థానిక సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి, పోలీసులు ఘటన ప్రాంతానికి చేరుకొని





క్షతగాత్రులను సత్తుపల్లి హాస్పిటల్ కు తరలించి



బాధిత కుటుంబాలకు సమాచారం అందించారు. ప్రమాదానికి సంబంధించివిచారణ జరుపుతున్నట్టు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు.అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు కారణంగా కార్ డివైడర్ ఢీకొని ప్రమాదం జరిగి ఉండవచ్చు అని స్థానికులు తెలిపారు.

## ఆరోగ్యానికి ఐదు సూత్రాలు

### పిల్లల ఆరోగ్యం పై నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ కె వి కృష్ణారావు

**ఖమ్మంబ్యూరో/డిసెంబర్3 (జర్నలిస్ట్ వార్త):** టేకులపల్లి గురుకులంలో న్యూ లక్ష్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు గరిడేపల్లి సత్యనారాయణ అధ్యక్షతన పిల్లల ఆరోగ్యం పై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే 5 సుత్రాలు పాటించాలి . ఆ 5 సుత్రాలు సమతుల్య ఆహారం , ప్రశాంతమైన నిద్ర , శారీరక శ్రమ , పరిశుభ్రత , వినోదం . సమతుల్య ఆహారం అంటే విటమిన్లు , మినరల్స్ , పీచు పదార్థాలు , పిండి పదార్థాలు , మాంసం కృతులు , కొవ్వు పదార్థాలు సమపాళ్ళలో ఉండటం . పిల్లల ఎదుగుదలకు మూడు రకాల ఎలిమెంట్స్ అవసరం . ఐరన్ , క్యాల్షియం , జింకు . యాపిల్ గాని బెల్లం గాని ఖర్జూర పండ్లు , పాలకూర , మటన్ , బీట్రూట్ , మునగాకు , కిస్ మిస్ లు లాంటివి తీసుకుంటే ఐరన్ వస్తుంది . నువ్వులు , తమలపాకులు , రాగిజావ లాంటివి తీసుకుంటే క్యాల్షియం లభిస్తుంది . బూడిద గుమ్మడికాయ గింజలు , సన్ఫ్లవర్ గింజలు , పల్లీలు తినడం వల్ల జింకు వస్తది . ఇటువంటి పదార్థాలు తీసుకోవడం వల్ల చాలా వరకు జబ్బులు రాకుండా ఉంటాయని అన్నారు . కావున పిల్లలకు రాగి జావను మజ్జిగలో గానీ బెల్లం వేసి తాపించాలి . నువ్వులు బెల్లం ఉండలు కలిపి తింటే ఐరన్ ఐరన్ మరియు క్యాల్షియం వస్తాయి . ప్రశాంతమైన నిద్ర అంటే పిల్లలు 6 నుంచి ఎనిమిది గంటలు విధిగా నిద్ర పోవాలి . దీనివలన బాడీ అంతా రిపేర్ అయి రోగ నిరోధక శక్తి పెరిగి ఎటువంటి జబ్బులు రాకుండా




ఉండటానికి దోహదపడుతుంది . శారీరక శ్రమ అంటే పిల్లలు ఉదయం పూట ప్రతిరోజు ఎండలో ఒక గంట సమయాన్ని కేటాయించి వాకింగ్ , రన్నింగ్ , సైక్లింగ్ , యోగ లాంటి వ్యాయామలు చేయాలన్నారు . దీనివలన శరీరం రిలీఫ్ అయ్యి హ్యాపీ హార్మోన్స్ విడుదల అయి మానసికమైన ఆరోగ్యం మెరుగు పడుతుంది . విటమిన్ డి వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఎటువంటి జబ్బులు రాకుండా ఉండటానికి దోహద పడుతుంది . పరిశుభ్రత లో వ్యక్తిగత పరిశుభ్రత , పరిసరాల పరిశుభ్రత లు ఉంటాయి . వ్యక్తిగత పరిశుభ్రత అంటే శరీరానికి శుభ్రంగా ఉంచుకోవడం , గోర్లు కత్తిరించుకోవడం . ఎప్పటికప్పుడు చేతులను హ్యాండ్ వాష్ తో శుభ్రంగా కడుక్కోవడం వల్ల చాలా రకాల జబ్బులు రాకుండా చూసుకోవచ్చు . పరిసరాల పరిశుభ్రత లో ఇంటి చుట్టుపక్కల పిచ్చి మొక్కలు , వేస్ట్ నీరు నిలవ లేకుండా చేయడం వల్ల దోమలు ఉండవు . దాని వలన మలేరియా , బోదకాలు , డెంగు లాంటి జబ్బులు రాకుండా



ఉంటాయి . వినోదం అంటే పిల్లలను సంతోషం పరిచే సినిమాలు , టీవీలలో కార్యక్రమాలు గాని , కామెడీ దృశ్యాలు పిల్లలు చూడటం వల్ల ఆహ్లాదము సంతోషం కలిగి మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు . దీంట్లో భాగంగా పిల్లలను అప్పుడప్పుడు పార్కు మరియు టూర్లకు తీసుకుని పోవడం వలన వాళ్ల మానసిక ఆరోగ్యం మెరుగు అవుతుంది . అలాగే డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త వహించాలి . హాస్టల్లో ఉన్న పిల్లలకు ఎక్కువ శాతం ఎలర్జీ వస్తది కావున గజ్జి తామర రాకుండా ఉండాలంటే తడి దుస్తులు ధరించకూడదు . కావున పొడి దుస్తులు ధరించాలి . ఒకవేళ వ్యాధులు వస్తే వెంటనే చర్మవ్యాధుల డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం సునీత , వైస్ ప్రిన్సిపాల్ ఏ రీనాధారిదేవి , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ డి స్వప్న లత , %ఒ% కే శైలజ , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి మరియు టీచింగ్ స్టాఫ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రతీ సబ్ స్టేషన్ లో ప్రత్యాన్మాయ సరఫరా ఏర్పాటుకు చర్యలు

## .జనగాం ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సిహెచ్ సంపత్ రెడ్డి



**స్టేషన్ ఘన్ పూర్ /డిసెంబర్ 3(జర్నలిస్ట్ వార్త) :** స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో బుధవా రం ఎస్ఈ ఆపరేషన్ జనగాం టిజి ఎన్పిడిసిఎల్ సిహెచ్ సంపత్ రెడ్డి పర్యటించి 132/33కేవి, 33/11 కేవి విద్యుత్ ఉప కేంద్రాలతో పాటు,విద్యుత్ నియంత్రి కల మరమ్మతు కేంద్రం,నూతన డిఈ కార్యాలయం భవన సముదాయ నిర్మాణపనులను పర్యవేక్షించారు.

ఈసందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ రాబోయే వేసవి లో నిరంతరాయ సరఫరాఇవ్వడానికి సిబ్బంది ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేయాలని,అందులో భాగంగా ప్రతీ విద్యుత్ నియంత్రికల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించి టాంగ్ టెస్టర్ ద్వారా రీడింగ్లను నమోదు చేసి సరఫరాలో హెచ్చు తగ్గులను సరిచేయాలన్నారు. సంబంధిత అధికారులు పట్టణ కేంద్రాల్లోని ఓవర్లోడ్ నియంత్రికలతో పాటు,మూడు వైర్ల లైన్ల వివరాలను అందించాలన్నారు,అదేవిధంగా విపత్కర సమయాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రతీ విద్యుత్ ఉప కేంద్రానికి ప్రత్యాన్మాయ సరఫరాఅందుబాటులో ఉండే విధంగా 33 కేవి లైన్ల వివరాలను అందించాలన్నారు.విద్యుత్ నియంత్రికల మరమ్మతు కేంద్రాల్లో పర్యటించి వినియోగదారులకు ఇబ్బందిలేకుండా నియంత్రికలను ఎప్పటి కప్పుడు మరమ్మతులు చేసి తొందరగా అందిం చాలన్నారు.ఈసందర్భంగా నూతన డిఈ కార్యాలయ భవణ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగత పను లను పూర్తిచేయాలని సంబంధితగుత్తేదారును ఆదేశిం చారు.ప్రతీ ఒక్కరూ భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిఈ ఆపరేషన్ ఘనపూర్ బి సారయ్య, డిఈ ఎంఆర్టి విజయ్ కుమార్, ఏడిఈ టెక్నీకల్ భద్రయ్య, ఏడిఈ ఆపరేషన్ ఘనపూర్ పి రణధీర్ రెడ్డి, ఏఈ టెక్నీకల్ ఎం శ్వేత, ఏఈ ఆపరేషన్ ఘనపూర్ టౌన్ పి శంకర్,సబ్ ఇంజనీర్ పి సాధన,బి హరిత, సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ ఓ యాదగిరి, లైన్మెన్ వాసం శ్రీధర్, అన్వర్ పాషా,రాజు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం శరీరానికే గాని మనసుకు కాదు

## వర్ధన్నపేట ఎంఈఓ మామునూరు శ్రీధర్





**వర్ధన్నపేట/డిసెంబర్3(జర్నలిస్ట్ వార్త):** వైకల్యం అనేది శరీరానికే గాని మనసుకు కాదని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ అన్నారు. ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలోని భవిత సెంటర్ లో దివ్యాంగ చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ

దివ్యాంగుల చిన్నారులలో వైకల్యంఅనేది వారి శరీరానికే గాని వారి మనసుకు కాదని వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నవని వీటిని తల్లిదండ్రులు సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. సమగ్ర శిక్షా వారు ఉచిత ఉపకరణాలు ఉచిత ఆపరేషన్స్ అలోవెన్సెస్ అన్ని ఇవ్వడం జరుగుతుందని ఫీజియోథెరపి సేవలు గూడా ఇవ్వ డం జరుగునని కాబట్టి భవిత కేంద్రం నందలి ఐ ఈ ఆర్ పి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ చిన్నారులకు భవిత కేంద్రాలు ఎంతగానో ఉపయుక్తమగును కాబట్టి కేంద్రాలను చిన్నారుల తల్లిదండ్రులు తప్పక ఉపయోగించు కొని చిన్నారుల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రసన్న, సంధ్య, ఐ ఈ ఆర్ పి మంజుల ఫిజియోథెరపిస్ట్ స్వాతి, ఎమ్మార్సీ కోట వాణి, భాస్కర్, సిఆర్పిలు రమ, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవి ఒక అప్పుల ఊబి...!

## -ఖద్దరు చొక్కా వెనుక.. కన్నీటి గాథ...!

## -రాజకీయాల మోజులో జీవితాలు అతలాకుతలం...!



**బయ్యారం/డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):**

గ్రామపంచాయతి ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలకమైనవిగా పరిగణిస్తారు.గ్రామాల్లో సర్పంచ్ ఎన్ని కలు మామూలు పోటీలు కావు.ఇది కేవలం అధికార పదవి కాదు మొత్తం గ్రామాన్ని నడిపించే బాధ్యత.అందుకే సర్పంచ్ బరిలోకి దిగేవారు ముందే జాగ్రత్తగా ఆలోచించాలి.గెలవడం ఒక్కటే లక్ష్యమైతే తర్వాత ఎదురయ్యే ఒత్తిడులు,అభివృద్ధి కష్టాలు భరించడం కష్టం.

**అభివృద్ధి చేసి.. అప్పుల ఊబిలో చిక్కి..**

గతంలో ఎన్నో గ్రామాల్లో సర్పంచులు తమ సొంత డబ్బులతో పెట్టుబడి పెట్టి రోడ్లు వేశారు, లైట్లు పెట్టించారు, కాలు వలు, భవనాలు నిర్మించారు.బిల్లులు రాక అప్పులు పేరుకుపోయి ఇబ్బందులు పడిన సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయి.ఒక్కో సర్పంచ్ సుమారు 15 నుంచి 20 లక్షల వరకు సొంతంగా ఖర్చు చేసిన ఉదాహరణలు ఉన్నాయి.కొన్ని చోట్ల ఈ అప్పుల భారం భరించలేక, ఆత్మహత్యకు దిగిన ఘటనలు కూడా నమోదయ్యాయి.ఈ పరిణామాలు సర్పంచ్ బాధ్యతల భారాన్ని,ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న జాప్యాన్ని అద్దం పడుతున్నాయి.

**అభ్యర్థులు ఓటుకు నోటు ఇవ్వడం మానుకోండి..**

సర్పంచ్ అభ్యర్థులు గెలవడం కోసం ఓటర్లకు డబ్బులు,మద్యం,కానుకలు పంచే అలవాటుకు రాజకీయ నాయకులే బీజం వేశారు.దీనివల్ల నిజాయితీ,విలువలు ఉన్న వ్యక్తులు ఎన్నికల్లో నిలబడలేకపోతున్నారు. సర్పంచ్ బరిలో నిలిచే ప్రతి ఒక్కరూ ఈ విషవలయం నుంచి బయటప డాలని,అభ్యర్థులు బహిరంగంగా నేను డబ్బులు ఇవ్వను.ఓట్లు కొనను. స్వచ్ఛందంగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను అని ప్రజలకు హామీ ఇవ్వాలి.ప్రజల అభిమానాన్ని గెలుచుకుని,అందరినీ సమానత్వంతో చూస్తానని,అందుబాటులో ఉంటానని భరోసా ఇవ్వాలి.ప్రస్తుత ఈ ఎన్నికల విధానంలో ఈ మార్పు రావాల్సిన ఆవశ్యకత ఉంది.

**ఓటు అమ్ముకుంటే ప్రశ్నించే హక్కు కోల్పోతారు..**

ఓటర్లు కూడా ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కు విలువను గుర్తించాలి.నోటుకు, మందు బాటిళ్లకు, బిర్యానీలకు మీ ఓట్లను అమ్ముకుంటే, ప్రశ్నించే హక్కును మీరే కోల్పోతారని ప్రజలు గ్రహించాలి.డబ్బులు తీసుకోకుండా ఓటు వేస్తే...గ్రామంలో ఏదైనా సమస్య వస్తే,ఈ సమస్యను ఎందుకు పరిష్కారం చేస్తలేవని గట్టిగా నిలదీసే హక్కు మీకు ఉంటుంది.ప్రజలు డబ్బులు తీసుకోము అని ప్రతిజ్ఞ పూని,డబ్బులివ్వని మంచి వ్యక్తులను ఎన్నుకుంటేనే గ్రామంలో నిజమైన మార్పు సాధ్యమవుతుంది.

**పదవి ఒకరిది.... పెత్తనం మరొకరిది...**

ఎన్ని చట్టాలు వచ్చినా, గ్రామాల్లో ఇంకా పెత్తందారీ కులాలదే రాజ్యం. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారు సర్పంచ్ అయితే, తెర వెనుక నుండి పెత్తందారులు నడిపిస్తున్నారు.ఇక మహిళలు సర్పంచులు అయితే వారి భర్తలే అధికారం చెలాయిస్తున్నారు. నామమాత్రపు సర్పంచ్లతో గ్రామ స్వరాజ్యం కల ఎలా సాకారమవుతుంది..?2025 సర్పంచ్ ఎన్నికలు మార్పుకు నాంది కావాలి.ఈ సారి గ్రామాల్లోని యుతీ, యువకులు, మహిళలు అందరూ ఆలో చించి ఓటు వేయాల్సిన అవసరం ఉంది. మన అభ్యర్థి.. విలువలు ఉన్న వాడా.. చదువుకున్నావాడా..? అభివృద్ధి చేసే సామర్థ్యం ఉన్నదా.? అనే ప్రశ్నలు వేసుకోవాలి.సరైన వ్యక్తిని ఎన్నుకోవాలి.గ్రామాల్లో మంచి నాయకులు ఎదిగితేనే జిల్లా,రాష్ట్ర, దేశానికి మంచి నాయకులు వస్తారు. ఈ ఎన్నికలు మార్పుకు నాంది పలకాలి.

## గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా

# ఈనెల 4వ తారీఖున నామినేషన్ వేయబోతున్న మల్లవరం గ్రామస్తులు కటికి .కిరణ్ కుమార్



**తల్లాడ/డిసెంబర్3(జర్నలిస్ట్ వార్త):** మల్లవరం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బరిలో కిరణ్ కుమార్ కటికి. యూత్ కాంగ్రెస్ అధ్యక్షత హోదాలో మల్లవరం గ్రామంలో తల్లాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం అనేక కార్యక్రమాలు చేపట్టి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ విజయం కొరకు, మల్లవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ కొరకు ప్రత్యేకమైన పాత్ర పోషించిన ప్రముఖుడు. మల్లవరం గ్రామ ప్రజలు ఆదేశానుసారం ఈ నెల 4వ తారీఖున కటికి కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి నామినేషన్ వేస్తున్నట్లు మల్లవరం గ్రామ ప్రజలు తెలిపారు.

# తెలంగాణ అమరునికి ఘన నివాళి.



**బయ్యారం/డిసెంబర్ 3(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కంబాల లెనిన్ యాదవ్ నివాళులర్పినట్లు తెలిపారు.అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతా చారి అని అన్నారు.కేసీఆర్ అరెస్టును, ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడని తెలిపారు.

# సభా హక్కుల ఉల్లంఘన ఇస్తే గట్టిగా జవాబిస్తా

## కుక్క వ్యవహారంపై రేణుకా చౌదరి ఘాటు స్పందన

**న్యూఢిల్లీ,డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ ఎంపీ రేణుకా చౌదరి తన కారులో ఒక కుక్కను తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి రావడం ఇటీవల సంచలనమైంది. ఎంపీలకు కల్పించిన హక్కులకు ఇది విరుద్ధమని బీజేపీ దీనిపై మండిపడగా, ఆమెపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెట్టనున్నారనే ప్రచారం జరిగింది. దీనిపై పార్లమెంటు వెలుపల ఆమెను మీడియా బుధవారంనాడు ప్రశ్నించినప్పుడు ఆమె 'బౌ బౌ' అంటూ రియాక్షన్ ఇచ్చారు. 'ఇంతకంటే ఏమి చెప్పాలి? తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు చూద్దాం. సమస్య ఏముంది? అది వచ్చినప్పుడు గట్టి సమాధానమిస్తాను' అని చెప్పారు. పార్లమెంటు సమావేశాల రేణుకా చౌదరి కారులో ఒక శునకాన్ని తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి వచ్చారు. వెంటనే భద్రతా సిబ్బంది ఆ కుక్కను వెనక్కి పంపేశారు. తాను రోడ్డుపై వస్తున్నప్పుడు రెండు వాహనాలు ఢీకొని మధ్యలో కుక్కపిల్ల కనిపించిందని, అది గాయపడి ఉంటుందని భావించి కారులో తీసుకువచ్చానని, ఇక్కడకు వచ్చిన వెంటనే ఆ కుక్కను తన ఇంటికి పంపించేశానని చెప్పారు. ఇందులో సమస్య ఏముందని ప్రశ్నించారు. రేణుకా చౌదరి చర్యను బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ తప్పుపట్టడంతో ఆమె తిరిగి స్పందించారు. కాలుష్యంతో జనం చనిపోతున్నారు. దానిపై ఎవరికీ ఎలాంటి బాధ లేదు. బీఎల్ఓలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్ల కుటుంబాలు అతలాకుతలమవుతున్నాయి. అయినా వాళ్లకు ఎలాంటి పట్టింపూ లేదు. కార్మిక చట్టాలు రుద్దుతున్నారు. సంచార్ సాథీ యాప్ బలవంతంగా మనపై రుద్దుతున్నారు. కానీ రేణుకా చౌదరి కుక్క అందరికీ ఆందోళనకరమైన విషయంగా కనిపిస్తోంది. ఇంతకంటే ఏమి చెప్పాలి? మూగజీవాలను నేను ప్రేమిస్తూనే ఉంటాను' అని అన్నారు. పార్లమెంటు ఆవరణలోకి కుక్కలు రాకూడదనే నిషేధం ఏదీ లేదని, అటల్ బిహారీ వాజ్‌పేయి కూడా ఒకసారి ఎద్దులబండిపై వచ్చారని గుర్తుచేశారు.

# మరింతగా క్షీణించిన రూపాయి



ముంబై,**డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):** యుఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఉదయం ట్రేడింగ్‌లో 6 పైసలు తగ్గి చరిత్రలో తొలిసారిగా 90.02కి చేరుకుంది. గ్రీన్‌బ్యాక్‌తో పోలిస్తే 89.96 వద్ద ప్రారంభమైన రూపాయి, రికార్డు స్థాయిలో 90.15కి చేరుకుంది. తరువాత కొంత కోలుకుని 90.02 వద్ద ట్రేడవుతోంది. ఇది దాని మునుపటి ముగింపు కంటే 6 పైసలు తగ్గింది. బ్యాంకులు అధిక స్థాయిలో యుఎస్ డాలర్లను నిరంతరం కొనుగోలు చేయడం, ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు కొనసాగడం దీనికి కారణమని చెబుతున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్లలో, సెన్సెక్స్ 165.35 పాయింట్లు తగ్గి 84,972.92కు, నిఫ్టీ 77.85 పాయింట్లు తగ్గి 25,954.35కు చేరుకుంది. రూపాయి క్షీణత అకస్మాత్తుగా సంభవించలేదు. ఇది 2025 అంతటా క్రమంగా తగ్గుతూ వచ్చింది. అప్పుడప్పుడు తిరిగి పుంజుకునే సంకేతాలు వచ్చినప్పటికీ కొనసాగలేకపోయింది. 2025 ప్రారంభంలో రూపాయి బలహీనపడటం ప్రారంభమైంది. 2025 జనవరి మధ్య నాటికి, రూ.86.70కి పడిపోయింది. మార్చి 10న 30 పైసలు తగ్గి సుమారు రూ.87.25కి చేరుకుంది. సెప్టెంబర్‌లో ఇది ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి చేరుకుంది. దాదాపు రూ.88.79కి చేరుకుంది. నవంబర్ 21న రూ.89.49కి పడిపోయింది. నవంబర్ చివరిలో ఇది కోలుకునే సంకేతాలను చూపించింది. కొన్ని రోజుల్లో రూపాయి రూ.89.26- రూ.89.28 మధ్య ట్రేడవుతూ నిలిచింది. కానీ దీనిని నిలబెట్టుకోలేకపోయింది. డిసెంబర్ నాటికి ఇది 90 దాటి దిగువకు పడిపోయింది.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపిల ఆందోళన

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3( జర్నలిస్ట్ వార్త):** మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. 'కార్పొరేట్ జంగిల్ రాజ్‌కి నో ? కార్మిక న్యాయానికి ఎస్' అని రాసిన బ్యానర్లు పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. కాగా, పార్లమెంటు సమావేశాల రెండో రోజు కూడా ఎస్ఐఆర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. కేంద్ర ప్రభుత్వం దీనిపై డిసెంబర్ 9న చర్చించేందుకు ఆమోదించింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.